# నెరజాణ

సంపుటము 1 | 1935 ఆగష్టు 1 | సంచిక 3


## టోపీడాస్ మనమడు కుచ్చు టోపీడాస్,


నరిశిపురం వేకట తిరుపతి పట్నాయకుల్.

" స హ జ గ్రా మ్య క వి. "


ఈయనసంగతి చాలకాలమునుంచీ ప్రసిద్ధిఅయినా కొద్దిగా చెప్తా.

"స్వామికనుపించెన్ నేటికినాజన్మతరియించెన్" అని తుంగల చలపతిరావునో లేక మిస్. శ్రీరంజనీనో చెప్పలేనుగాని మొత్తంమీమ్మీద యిద్దరినీ అనుకుందాం.యిమిటేషన్ చేస్తూ పోతున్నాడు వక వ్యక్తి. వానినడకచూస్తే తప్పకుండా వైల్డుఫ్లవర్లో బిలోమ్మరియాలావుంది. అతన్ని చూసేసరికి రామేశ్వరం ప్రయాణంలో బాపనకురిడీ శాలీకుండతో ప్రత్యక్షమై యెక్కడికి పోతున్నావంటే యెంత వ్యాకులపడతామో అంతవ్యాకులపడ్డాను. యీ యప్టుడేట్ వరల్డునడువడికా ప్రభావాన్నిచూచి. "జ్వరమువెంట చలియు చలివెంట తాపంబు దానివెంట" అన్నట్లు ఒకరినొకరు మించిపోతుంటారు. యాప్రక్క ఫ్రెంచికటింగు, ఆప్రక్కఫుల్ కటింగు, యాప్రక్క విరల్ క్రాపు, ఆప్రక్క రంగమార్తాండక్రాపు, యీప్రక్క మొండిచేతుల హాఫ్‌షర్టు, ఆప్రక్క కటింగుహేండ్సు బేబీకలర్ పావుషర్టు, యీసందులో గోల్డుగోల్డు పిన్నులు ఆసందులో రోజ్‌ఫ్లవరు పిన్ను, చెవులకు అంటే షర్టుచెవులకు, అక్కడ నిక్కర్లు, యిక్కడ అనేక రకాలపేంటులు, ఒకదగ్గరబెల్టు, ఒకదగ్గరబ్రీచస్, లాంగ్‌కోట్లు, ముడ్డగుపుకోట్లు సైలు, బోలు, సిల్కుహేండ్‌కర్చిప్సు, మిసనరీలేడీస్ అల్లే ఫూల్ కర్చిప్పు, ఒకడు తెల్లబిళ్లల కంటద్దాలు, ఒకడు నల్లబిళ్లల కళ్లద్దాలు, యింకాఅనేకరకాలుబిళ్లలు, ఒకడు యెల్ఫెంటు, ఒకడు అల్లాడీన్, అంటే, సిగరెట్లు. ఒకడు వేశ్యాలంపటుడు, ఒకడు లంజాలం

పటుడు. చూస్తూవుంటే వీరంతా యీ నవనాగరి
కతాప్రపంచాన్ని మరికొద్దిగ విూదికితోస్తున్నా
రని చింతించి, టోపీదానును సృష్టించినట్టు నమ్మే
ను. అందులో యీవ్యక్తి "యేవ్రూను" అంటే



"పార్వతీపూర్" అనడంలోనే తనగ్రేసంతాచూపి
అంత్య రెండక్షరాలు మిగుల్చు కుంటున్నాడని
తలంచి కాళ్లకు బుద్ధి చెప్పాను.

ఇతనివెంటనే షూట్ కేస్‌తో సహా యింకొక
మహానుభావుడు పోతున్నాడు, యించు మించు
యీతేడుకూడా మొదటివానికి డిటోఅని ఘంటా
పథంగా చెప్పొచ్చు. వారు సరాసరి మాగ్రా
మ సరిహద్దుల్లోకి వచ్చారు. వీరిని చూడనుద్దే
శ్యంతో వందమంది వచ్చారు గ్రామంలో వున్న
పెద్దలు. చిన్నపిల్లలు యిళ్లల్లో దూరేరు టీకాలు
వేశేబాబు అని. యీయాత్ర సతిక్రమించి ఒక
బట్టలవర్తకుని దగ్గరకు పోయారు. వీరు వెళ్లేసరికి,
ఆసాహుకారు యేదోపుస్తకాలు యింట్లోపెట్టి
గుడింపులెక్కలతో ప్రవేశించాను.

"ఏమయ్యా ! అలా వణుకుతున్నావు ?

"లేదండి నాలెఖలి వేనండి, నేనింటికి తీసుకె
ళ్లేవి నాకుమామడు చదువుకునే పుస్తకాలండి,

(వచ్చిన పెద్దమనిషి యేదోఆలోచించి)

"మాటలుమాని సీతాళాలుతే ?

"చి.........త్తె......

"షుట్‌పెట్ తే! అని మైలుదూరంయున్న జం
తువులు బెదిరేటట్టు గట్టిగా కేకపెట్టాడు క్రింద
తాళాలుగుత్తి పడివున్నది. "శెంభుశాస్త్రిలూ
బీరువాతీసినూడు? దొంగ" రు 450_0_0 లు
వేశేస్తాను. "రక్షించని పాదాలు పట్టాడు"

"చప్ యూస్లెస్ నీదగాలెఖలుచూస్తే నాకు
చాలా కోపంగావుంది గావున 50_0_0 జరీ
మానా యియ్యవలె. అని కాగితంమీద రిపోర్టు
అని వ్రాసి శెంభుశాస్త్రిలు కండిచ్చాడు. శెంభు
చదివి కోపటని యింట్లోకి తీసుకెళ్లాడు. మరల
నవ్వుతూప్రవేశించాడు శెంభుడు. యిద్దరు నిష్క్ర
మించారు.

శెంభు_దాసుగారూ యేంటండీ మీధైర్యం ?

కుచ్చుటోపీ—అలాప్రవర్తిస్తేగాని యీకా
లంలో నీవు నేనూ చలామణీ అయేదేటోయి !

శెభు—మనం బట్టసలర్తకుల:గా వెళ్లాం ఆఫీ
సర్లుగా మారాం.

కుచ్చుటోపీ—నాలుగురోజుల ఖర్చు దాటే
టందుకు పోతే 400-0-0 లు సంపాదించాం.
యిప్పుడు ఒకదమ్మిడీ దానధర్మాలకి వప్పుకుం
టారా! వల్లంపాటి కామరాజులాగ వరదైన
సత్కార్యాలు చేశాడా!

యిలా దారిలో మాట్లాడుతూ మాయమ
య్యారు. యిటువంటి సప్టాలు కలిపేందుకు గజు

జేబులో రెండుఅంగుళాలు తగ్గిస్తే నూర్లు, యేభై లు జరిమానాలు వేశారు. మొత్తమ్మీద కొం దూనష్టాలే. ఇట్టివాళ్లని టోపీవేయడానికి మన కుచ్చుటోపీదాసే చాలాంక్రైనవాడు. చెడ్డపని చేసేవారినావేశించి, వారిలో ఐక్యమై, వాడిసుంప చెంపి, వాని మంచికోసర్తనకు తీసకొచ్చేవాడే "నె అ జా ణ" పెంపుడు కుమారుడు. మళ్లీ నెల లో యేదైనగమత్తుచేస్తే చెప్తా. యిప్పటికి నన్ను విడిచిపెట్టండి. యిటువంటివి అడిగినవారికి అడగని. వారికి చెప్పిన "నె అ జా ణ" తో మనవిచేశాను.

శలవు...... శలవు...... శలవు.

నెఅజాణా!

"నెపముదొరకినవారిని దెప్పినీవు
రమ్యగుణములు కుగుణముల్ రచ్చబెట్టు
జాణ్ణనాటను నిన్నెరజాణవందు
చిరముధరిలుదువుగాక, చింతలేక"

---

## శంఖాలతావళం.

హెచ్. వెంకట్రావు. (వాఙ్మయసమితి) పెదపూడి.

౧

ఏమండీ, ఈపాటి కెళ్లిపోదాం, అత్తగారో క్కరు వుంటారు యింటివద్ద, అప్పుడే 8 గంటలు కావస్తోంది" అంది కమలం.

ఎప్పుడూ మాట్లాడే ఫిలుము చూడలేదు యీవేళ "సావిత్రి" తెలుగుఫిలుముకూడా తీసుకెళ్లండి, అంటే నేనా తీసుకొచ్చాను" అన్నాడు మోహనుడు. అప్పటికి సావిత్రీ సత్యవంతుల వివాహం జరిగింది. విరామకాలం లైట్లన్నీ వెలిగించబడ్డాయి. తన కారుడ్రైవరును కారు సిద్ధంచేసి యుంచమని ఆజ్ఞాపించాడు. కమలంతో కారువద్దకువచ్చి, యిరువురు కారెక్కారు. మరొక మూడునిమిషములకు వారిభవనము ముందే నిలుపుచెయ్యబడింది కారు. ముందుమోహనుడు, వెనుక కమలం లోపల కెళ్లారు.

'నాయనా అప్పుడే వచ్చేశారేమోయి. సరదాగా వెడతామంటే ఆరుగంటలకే వంటలు భోజనాలు పూర్తయ్యేటట్టు యేర్పాటుచేశాను సావిత్రికథ అప్పుడే పూర్తయ్యిందా? ఏం, కమలం, కథ యేమన్నా బాగుందా? అంది కమలం అత్తగారు—సుభద్రమ్మ.

"ఉండండి" అంది కమలం సవినయంగా— కారుషెడ్‌లోనికి తీసుకుపోయ్యాడు డ్రైవరు. పీఠితలుపు వేసుకొని వెళ్లిపోయింది అత్తగారు. కమలా మోహనులు వారిపడకగదినే చేయున్నపువ్వుల తోటలోని కెళ్లారు-చల్లగాలికోసరం

౨

కమలం 16 సంవత్సరముల నిండు జవ్వని. ఆలేచెక్కులజిగి, ఆమోవికెంపు, ఆ అవయవ పుష్టి ఆ కోమల శరీరమూ, ఆమె సౌందర్యాన్ని వ్యక్తపరుస్తున్నాయి. డైమండ్సు చెక్కబడ్డ లోలకులు, ఒక బంగారపు మెడగొలుసు, నాలుగు జతల గాజులు, సహజసౌందర్యవతి యగు నామె లావణ్యమును ద్విగుణీకృతం చేస్తున్నాయి పాలపిట్టరంగు సిల్కుమీద జరీ పువ్వులువెయ్య